
ఆంధ్రుల పత్రిక - అంతర్జాతీయ పత్రిక

ఫిబ్రవరి 2004
100 పేజీలు
రు. 20/- :: US $ 6

# రచన

ఇంటింటిపత్రిక



## కరుణ రసాభినయ దేవత జూ॥ శ్రీరంజని

## ప్రత్యేక పరిచయ వ్యాసం - కంపెల్ల రవిచంద్రన్



| సలహాదార్లు | మార్కెటింగ్ |
|---|---|
| కాళీపట్నం రామారావు<br>కవన శర్మ<br>అత్తలూరి నరసింహారావు<br>వసుంధర<br>కోడూరి శ్రీరామమూర్తి<br>కేతు విశ్వనాథరెడ్డి<br>డా. ఎన్. సురేంద్ర<br>వై. రాంబాబు & శాయి<br>డా. డి.వి.ఆర్. పూషా | శాండిల్య మార్కెటింగ్<br>5-4-670, నాంపల్లి స్టేషన్ రోడ్,<br>హైదరాబాద్ - 500 001<br>ఫోన్ : 4614641, 4602491<br>**సంపాదకుడు**<br>వై.వి.యస్.ఆర్.యస్. తల్పశాయి<br>**అసోసియేట్ ఎడిటర్**<br>'హంసలేఖ' |

***The Only Magazine Administered by Writers***

ఫోను : 2544 & 21747
Gram : ANDHRAPATRIKA

# ఆంధ్రసచిత్రవారపత్రిక

7, తంబుచెట్టిస్ట్రీట్,
పో. బా. నెం. 212.

[ANDHRA SACHITRA VARA PATRIKA]
7, THAMBU CHETTY STREET, MADRAS-1.

19-7-61

"తెలుగు - వెలుగు"

అయ్యా,

పై శీర్షికకు సంబంధించిన వ్యాసరచన పోటీలో మీరు పంపిన వ్యాసానికి ప్రథమ బహుమతి లభించినదని తెలుపటానికి సంతసిస్తున్నాము. ఇందులో జతపరచిన రు.50/- చెక్కు మా హృదయపూర్వక అభినందనలతో స్వీకరింప ప్రార్థన.

మీ వ్యాసం 2-8-61 సంచికలో ప్రచురిస్తాము.

చిత్తగించవలెను

Recd 25.7.61

ఎస్. వెంకటేశ్వరరావ్
సంపాదకుడు

Pl. A/c.
Encl: One cheque DY/60 0105294/19.7.61
Rs 50/-

**పై** ఉత్తరం 'తెలుగు వెలుగు' పోటీలో బహుమతి పొందిన వ్యాసకర్త శ్రీ యం.వి. రామస్వామిగారికి రాయబడినది.

పొరపాటు ఎక్కడ, ఎప్పుడు జరిగిందో తెలియదు గానీ 'తెలుగు వెలుగు -76' వ్యాసకర్త 'అయ్యవారే' (శ్రీ శివలెంక శంభుప్రసాద్‌గారు) అని రికార్డు కాబడింది. ఇప్పుడు ఆ బహుమతి వ్యాసకర్తను సాధికారంగా, సాక్ష్యాధారాలతో గుర్తించడం సాధ్యపడింది. ఆ వ్యాసకర్త రాసి పంపిన స్వీయ పరిచయాన్నీ, వ్యాసరచనకు దారి తీసిన వివరాలనూ ఈ సంచికలోనే ప్రచురిస్తున్నాము.

లబ్ధప్రతిష్ఠులైన తిరుమల రామచంద్ర, నండూరి రామమోహనరావు, ముళ్ళపూడి వెంకటరమణ తదితరులు 'తెలుగు వెలుగులు' రూపకల్పనలో సంపాదకులకు తోడ్పడ్డారని తెలుస్తోంది. అలాంటి మహామహుల కృషితో వెలువడిన వ్యాసాలకు దీటుగా ఒక సాధారణ పాఠకుడు రాసిన వ్యాసం నిలబడడమూ, దాన్ని పోటీ నిర్వాహకులు అంగీకరించి ఎంపిక చేయడమూ అలనాటి న్యాయనిర్ణేతల నిబద్ధతకు తార్కాణం! మరి ఈ నాటి పోటీలో.... (మరోసారి విశ్లేషించుకుందాం).



ఈ పత్రిక మీది! మీ అభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!

సంపుటి : 3
సంచిక : 11
ఫిబ్రవరి: 2004

# రచన
ఇంటింటి పత్రిక

పేజీలు : 100
వెల : రూ. 20/-

ముఖచిత్రం : **వరూధినీ ప్రవరాఖ్యులు** చిత్రకారుడు : **బాలి**

చిరునామా:1-9-286/3, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్-500044. ఫోన్: (ఆ) : 27071500 (ఇ) : 27077599
*email : rachanapatrika@hotmail.com, talpasai@rachana.net* *www.rachana.net*

**సంపాదకీయం..... 5**

## కథలు

అనువాద కథ : మృత్యుసంగీతం ... 17
*ఆంగ్లం : రుకున్ ఎడ్వాని*
*తెలుగు : కొండా కోటిరెడ్డి*
కానుక - *కె.వి. గిరిధరరావు* ... 27
నీలాంబరి - *జి. రామకృష్ణశాస్త్రి* ... 30
చిన్నమాయను... పెనుమాయ - *కె.యస్.యన్. మూర్తి* ... 34
ఇంటర్నేషనల్ ఫ్రాంచైసీ - ఫ్రాంచైసీ కావలెను - *అంబల్ల జనార్దన్* ... 38
అవసరపడని వాళ్ళు - *రుక్మిణి* ... 45
గుండెమీద బండ - *పొత్తూరి విజయలక్ష్మి* ... 52
కథాపీఠం :: ఆఘాత హృదయుడు - *ఎలక్ట్రాన్* ... 57
అనగనగా ఒక మంచి కథ ... 73
గూటిలో చిలక - *సొదుం జయరాం*
కథాప్రహేళిక :: కథా! ఓ కథా! ... 84
- *యస్.యస్.వి. రమణరావు*

## సీరియల్ రచనలు

సైన్సు నడచిన బాట - *డా॥ కవనశర్మ* ... 50
శ్రీరాముని దయచేతను... - *వసుంధర* ... 64
పసిడి మనసులు - *జి. జానకీశాస్త్రి* ... 81
సీత (ఉత్తర ఖండము) - *విశ్వనాథ అచ్యుతదేవరాయలు* ... 89

## ప్రత్యేక రచన

కరుణరసాభినయ దేవత జూ. శ్రీరంజని ... 13
- *కంపెల్ల రవిచంద్రన్*

## శీర్షికలు

ఉత్తర రచన ... 6
పజిలింగ్ పజిల్ - *అవసరాల రామకృష్ణారావు* ... 10
చిన్ని Noteలో ఎన్నెన్నో . . . . ... 32
- *అవసరాల రామకృష్ణారావు*
సాహితీవైద్యం - *వసుంధర* ... 77
రచనా సమీక్ష ... 96
చార్మినార్ కబుర్లు - *యామిజాల రాజీవ* ... 97

## కవితాలంకారికులు

జి.వి.ఆర్.కె. శర్మ ... 2

## విశేష రచనలు

తెలుగు వెలుగు -76 వ్యాసకర్త స్వీయ పరిచయం ... 8
మన సొదుం - మన జయరాం ... 70
- *కేతు విశ్వనాథరెడ్డి*

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

# వచ్చే సంచిక


# ఉగాది

# ప్రత్యేక సంచిక

# 200 పేజీలు

# మామూలు కవిత

ఓ.వి.ఆర్.కె. శర్మ



మామూలు రచయితను నేను
నా భావాలు మామూలు – నా కవిత మరీను.

తెచ్చిపెట్టుకొన్న పిచ్చి పోకడలూ
వింత వింత పద విన్యాసాలూ
ఊహాతీతపు భావోన్మాదాలు – నాకు నచ్చవు

ఆనవాయితీగా ఉగాదుల నాహ్వానించడం కాని
పండితమ్మన్యుల్లా పంచరత్నాలల్లడం కాని
అత్యాధునిక ప్రక్రియలననుకరించడం కాని – నా కిష్టంలేదు

ఛందోనియమాలు సరిగ్గా తెలియవు
అంత్యప్రాసలంత బాగా కుదరవు
బంధకవిత్వపు బాదరబందీలో
శిలప్రాయపు సంస్కృత పదజాలంతో
యతిప్రాసపు సర్కస్ ఫీట్లతో
నిఘంటువుల్ని ఉటంకించి
అప్పకవీయాన్ని అప్పుచెప్పే
మహానుభావుల జోలికి – పోనుగాక పోను.

స్ఫూర్ఘధువంటే అర్థమేమిటో
క్లుప్తమన్న మాట ఎలా రాయాలో
కార్త్స్న్యమన్నమాట ఎలా పలకాలో – నాకు తెలీదు
అలాగని నేను నవ్యాతి నవ్యుణ్ణీ కాను
అయిదున్నర చరణాల హ్రస్వ గేయాలూ
అంతకన్నా కుదించిన అర్భక కవితలూ
దు(రదృ)ష్ట సమాసాలూ, దౌర్భాగ్యపు మణిప్రవాళాలూ
ఎబ్బెట్టు ఇమేజరీలూ, ఏబ్రాసి గ్రామ్యాలూ – నా క్కిట్టవు.

కవితలో అందం ఆనందం కరవై
హృదయానుభూతిని అణగద్రొక్కే
మితిమీరిన మేధాదృక్పథమన్నా
పగ్గాలు లేని పాండిత్య ప్రదర్శనమన్నా
అరువు తెచ్చుకున్న అలంకారాలన్నా – నాకు పడవు.

అనుకున్నదేదో హత్తుకునేట్టు చెప్పాలి.
స్పందించే భావన ఉండాలి, అలరించే భాష ఉండాలి.
అంత సులువుగా మాటల కందని ఊహల్ని
వీలైనంత సుందరంగా వెలువరించే సౌలభ్యం ఉండాలి
అంతరాంతరాల్లోని బాధలు బాహిర్గత గాథలు కావాలి
అదే కదా సుకవిత పరమావధి!
చలత్తరంగ సంక్షోభిత జీవన జలధిని
సుకవితా వ్యాసంగమొక హృదయంగమ నౌకాయానం
ఉక్కబోసి, ఊపిరాడని వేసగి బ్రతుకున
మనః కవాటాలు రవంత తెరిపించి
సుంతైనా ప్రసరించే కోమల శీతల పవనం కవనం!
ఇది సాంసారిక సైకత పథాన సేద తీర్చే ఒయాసిస్సు
ఇది వ్యయం లేని క్రయం కాని భావుక జన శుభాశీస్సు
ఏ పురాకృతమో ఈ కవితా తపస్సు?
సాహిత్యాకాశపు సురుచిర శక్ర ధనుస్సు!

# పుస్తక ప్రియులకు మహదవకాశం

| | కథా సంపుటాలు | రచయిత | | అసలు ధర | తగ్గింపు ధర |
|---|---|---|---|---|---|
| 1. | సెలవయింది | గంధం యాజ్ఞవల్క్యశర్మ | ... | రు. 54-00 | రు. 45-00 |
| 2. | అమెరికా బేతాళుడి కథలు | సత్యం మందపాటి | ... | రు. 30-00 | రు. 25-00 |
| 3. | రసికరాజ తగువారము కామా? | వసుంధర | ... | రు. 72-00 | రు. 60-00 |
| 4. | తెలుగువాడు పైకొస్తున్నాడు-తొక్కేయండి! | సత్యం మందపాటి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 5. | చెట్టు క్రింద చినుకులు | సత్యం మందపాటి | ... | రు. 54-00 | రు. 45-00 |
| 6. | గవర్నమెంటాలిటీ కథలు | సత్యం మందపాటి | ... | రు. 40-00 | రు. 30-00 |
| 7. | మేడ్ ఇన్ అమెరికా | సత్యం మందపాటి | ... | రు. 54-00 | రు. 45-00 |
| 8. | కథామహల్ - 2000 | 25 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 9. | గునుపూడి కథలు | పాలెపు బుచ్చిరాజు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 10. | నేనూ-చీకటి (నవల) | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 11. | కాశీభట్ల వేణుగోపాల్ కథలు | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 50-00 | రు. 40-00 |
| 12. | కథామహల్ - 2001 | 20 మంది రచయితలు | ... | రు. 80-00 | రు. 70-00 |
| 13. | బ్రెయిన్ డ్రెయిన్ (అను) అమెరికా మజిలీ కథలు | కవన శర్మ | ... | రు. 75-00 | రు. 60-00 |
| 14. | కథామహల్ - 2002 | 38 మంది రచయితలు | ... | రు. 116-00 | రు. 95-00 |
| 15. | నాటక దర్పణం | డా॥ డి.యస్.యన్. మూర్తి | ... | రు. 45-00 | రు. 35-00 |
| 16. | 'రచన' కార్టూన్లు | 79 మంది కార్టూనిస్టులు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 17. | డా॥ చిత్తర్వు మధు కథలు | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 18. | దిగంతం *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 19. | మంచుపూవు *(నవల)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 20. | ఎన్నారై కథలు | సత్యం మందపాటి | ... | రు. 50-00 | రు. 40-00 |
| 21. | చీకటిలో చందమామ *(నవల)* | సత్యం మందపాటి | ... | రు. 45-00 | రు. 35-00 |
| 22. | జనారణ్యం *(జనాభా సమస్య మీద సాధికార కథా వ్యాసావళి)* | ఎలక్ట్రాన్ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 23. | చిరునవ్వు వెల ఎంత? *(హాస్య కథలు)* | వసుంధర | ... | రు. 150-00 | రు. 130-00 |
| 24. | గణిత విశారద *(చిన్నపిల్లల నవల)* | అవసరాల రామకృష్ణారావు | ... | రు. 40-00 | రు. 30-00 |
| 25. | హంసగీతం *(చారిత్రాత్మక నవల)* | వివినమూర్తి | ... | రు. 100-00 | రు. 80-00 |
| 26. | శ్రీ తిరుపతి వేంకటేశ్వర వచనములు - శ్రీకృష్ణహేల | పాలెపు బుచ్చిరాజు | ... | రు. 45-00 | రు. 35-00 |
| 27. | ఈతరం స్త్రీ *(నవల)* | అర్నాద్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 28. | కథావాహిని - 2003 | 32 మంది రచయితలు | ... | రు. 100-00 | రు. 80-00 |
| 29. | ఆత్మధృతి | ఆదూరి వెంకట సీతారామమూర్తి | ... | రు. 80-00 | రు. 70-00 |
| 30. | వెలుగు వాకిట్లోకి.... | శ్రీరాజ్ | ... | రు. 80-00 | రు. 70-00 |
| 31. | తపన *(నవల) (రెండవ ముద్రణ)* | కాశీభట్ల వేణుగోపాల్ | ... | రు. 60-00 | రు. 50-00 |
| 32. | మధుమేహంపై విజయపథం | డా॥ చిత్తర్వు మధు | ... | రు. 50-00 | రు. 40-00 |
| 33. | బంగారు రోజులు *(నవల)* | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |
| 34. | నివేదన *(కావ్యం) (రెండవ ముద్రణ)* | రవీంద్రనాథ్ ఠాగూర్, తెలుగు: డా. తుర్లపాటి రాజేశ్వరి | ... | రు. 30-00 | రు. 25-00 |
| 35. | ఇరాక్ డైరీ | కవనశర్మ | ... | రు. 40-00 | రు. 30-00 |

A SERVICE ORIENTED INSTITUTION ADMINISTRATED BY Y.V.S.R.S. SAI

మీకు కావలసిన పుస్తకాలను ఉదహరిస్తూ, వాటి ఖరీదుకు సరిపడా సొమ్మును ఎమ్.ఓ/ డిమాండ్ డ్రాఫ్ట్ ద్వారా పంపితే, ఖర్చులు భరించి పోస్టులో కోరిన పుస్తకాలు పంపబడగలవు. రిజిస్టర్డు పోస్టులో పొందగోరిన వారు ప్రతి ఒక్క ఆర్డరుకు రూ. 17/- అదనంగా పంపాలి. **V.P.P. పద్ధతి లేదు.** DD to be drawn in favour of "VAHINI BOOK TRUST" payable at "Hyderabad".

వాహిని బుక్ ట్రస్ట్
1.9.286/3 విద్యానగర్, హైదరాబాద్ 500044

# పాత 'రచన'లు పొందే విధానం

**చా**లా కాలంగా కొత్తగా చేరుతున్న చందాదారులైతేనేమి, పాత పాఠకులైతేనేమి, పాత సంచికల కొరకు తరచుగా రాస్తున్నారు. ఇలా పాత సంచికలు అవసరమైన రచనాభిమానుల సౌకర్యార్థం మా దగ్గిర స్టాకు ఉన్నంతవరకూ చక్కగా బైండ్స్‌గా తయారు చేయించడం జరిగింది. ఆ వివరాలు :

| బైండ్ నెం | సంచికలు | | వెల | | బరువు | పోస్టేజి | రిజిస్ట్రేషన్ |
|---|---|---|---|---|---|---|---|
| 3. | ఫిబ్రవరి '93 నుండి సెప్టెంబర్ '93 | 7 | రు. 70/- | US $ 31 | 1250గ్రా | రు.38/- | రు. 17/- |
| 12. | జన్మదిన ప్రతిష్ఠాత్మక సంచిక '99 | 5 | రు. 90/- | US $ 30 | 750గ్రా | రు.23/- | రు. 17/- |
| 14. | జన్మదిన ప్రతిష్ఠాత్మక సంచిక 2000 | 7 | రు. 116/- | US $ 36 | 960గ్రా | రు.29/- | రు. 17/- |
| 15. | మార్చి '00 నుండి డిసెంబర్ '00 | 8 | రు. 150/- | US $ 48 | 1250గ్రా | రు.38/- | రు. 17/- |
| 16. | ఏప్రిల్ '01 నుండి డిసెంబర్ '01 *(2001 జన్మదిన ప్రత్యేక సంచికతో సహా)* | 11 | రు. 190/- | US $ 60 | 1250గ్రా | రు.38/- | రు. 17/- |
| 17. | జనవరి '02 - డిసెంబర్ '02 (దీపావళి ప్రత్యేక సంచికతో సహా) | 13 | రు. 260/- | US $ 54 | 1500గ్రా | రు.54/- | రు. 17/- |

పాత సంచికల బైండ్స్ ధరని అందులో ఉన్న సంచికలను బట్టి నిర్ణయించడం జరిగింది. ఇటీవల కాలంలో పోస్టలు రేట్లు అనూహ్యంగా పెరిగిన కారణంగా, బైండ్స్ ధరకు పోస్టలు చార్జీలు కలిపి పంపాల్సి ఉంటుంది. మూడు బైండ్స్‌కి తక్కువ కాకుండా తెప్పించుకునే వారికి రిజిస్ట్రేన్ ఖర్చులు 'రచన' భరిస్తుంది.

పాత సంచికలు కావలిసిన వారు ఆ బైండ్స్ ఖరీదును మనిఆర్డరు/డిమాండ్ డ్రాఫ్ట్ **(Drawn in favour of 'RACHANA' payable at 'HYDERABAD')** ద్వారా పంపితే తిరుగు టపాలో రిజిష్టర్ పోస్టు ద్వారా పంపగలము. ఈ అవకాశం కొద్దిగా ఉన్న స్టాకు అయిపోయేటంతవరకు మాత్రమేనని గమనించగలరు.


## చందాదారులు కండి!
## కొంత సొమ్ము ఆదా చెయ్యండి!

**12 సంచికలకు :: రు. 216 మాత్రమే!**
**(రు. 24 ఆదా!)**
**24 సంచికలకు :: రు. 408 మాత్రమే!**
**(రు. 72 ఆదా!)**
**36 సంచికలకు :: రు. 612 మాత్రమే!**
**(రు. 108 ఆదా!)**
**48 సంచికలకు :: రు. 816 మాత్రమే!**
**(రు. 144 ఆదా!)**
**60 సంచికలకు :: రు. 1020 మాత్రమే!**
**(రు. 180 ఆదా!)**
**100 సంచికలకు :: రు. 1500 మాత్రమే!**
**(రు. 500 ఆదా!)**
**జీవిత చందా : రు. 6000 మాత్రమే!**

### విదేశీ చందా వివరాలు:

ఎయిర్ మెయిల్ ద్వారా
**12 సంచికలకు**
**US $ 54 (or) equivalent Ind. Rupees (US $ 18 ఆదా!)**
**60 సంచికలకు**
**US $ 250 (or) equivalent Ind. Rupees (US $ 110 ఆదా!)**
***జీవిత చందా :*** **US $ 400 (or) equivalent Ind. Rupees**

గమనిక :విదేశీ చందాదారులు తమ చందాను రూపాయలలో కూడా చెల్లించవచ్చును.


## చందా కూపను

(కొత్త / బహుమతి / పొడిగింపు చందా)

పేరు :..............................................................................

పత్రిక పంపవలసిన
పూర్తి చిరునామా : ........................................................................

..................................................................................................

..................................................................................................

ఫోన్ నెం. : పిన్ ☐☐☐☐☐☐

Sub. Code No. ☐☐☐☐

Amount Rs....................................................................

D.D/Cheque/M.O. No : ........................ Date.................

To be drawn in favour of "**RACHANA**" payable at **HYDERABAD.** For outstation cheques please add Rs. **40/-** (for amounts upto Rs. 1000/-) and Rs.**55/-** (for amounts above Rs. 1000/-) towards Bank collection charges.

Receipt No. :

Date : Siganture

134


**1-9-286/3,**
**విద్యానగర్,**
**హైదరాబాద్ - 500 044**


Your e-mail ID : ......................................................................




*Thank you for your quick response. I solved December "3 Prasnalu Oke Samadhanam" and crossword. Can I send answers through e-mail? I sent answers earlier in the month of August, but I could not see my name in October book. I doubt it might have reached you very late. I sent it atleast 2 week before the due date. Please let me know whether I can send answers through e-mail. I love to solve the crossword and "3 Prasnalu Oke Samadhanam" and do immediately in a day or two after receiving the book. As we are in USA, we receive book late and after sending answers it takes more time to reach you. So please consider my request.*

***Sreenivas Ainapurapu, USA***


*(We have no objection for receiving them through e-mail - in PDF format only - from our overseas subscribers.* ***- Editor****)*

**కొ**ద్దికాలం క్రితం వరకు 'రచన'లో సీరియల్‌గా వచ్చిన నవల 'హంసగీతం' వాహినీ బుక్ ట్రస్ట్‌వారు పుస్తకరూపంలో ప్రచురించి మహోపకారం చేసారు.

సీరియల్‌గా వచ్చినప్పుడు ముక్క ముక్కలుగా చదివిన ఆ నవలని పుస్తక రూపంలో ఏకబిగిని చదివినప్పుడు ఎంతో గొప్పగా ఉందని చెప్పడానికే ఈ ఉత్తరం.

తెలుగులో నాకు తెలిసిన అటువంటి చారిత్రాత్మక నవల 'నభూతః', 'న భవిష్యతి' అని చెప్పలేను. ఎందుకంటే ఆ రచయితే మరొకటి వ్రాయవచ్చు.

ఒక చారిత్రాత్మక నవలని సర్వకాలీన సర్వజనీనంగా వ్రాయటం తమాషా కాదు. 'వార్ అండ్ పీస్' లాంటివి ఉన్నాయి. కాని అవి అందుకోలేనంత గతం లోతుల్లోవి కావు. ఇది తెలుగు నవల కాకపోతే ఒక అంతర్జాతీయ బహుమానానికి నోచుకొనేది. దాన్ని తెలుగు వాళ్ళు కనీసం గుర్తించాలని ఈ ఉత్తరం వ్రాస్తున్నాను.




"ఆ ప్రదేశంలో అప్పటి నుంచీ కవులూ, రచయితలూ, కళాకారులూ ప్రాణాలు బలి యిచ్చి తమ కళాస్వాతంత్ర్యాన్ని కాపాడుకునే (సత్) సాంప్రదాయం మొదలైంది.

"కవుల గళాలు విడుతున్న కొద్దీ, అవి ప్రజలలో జొరబడుతున్న కొద్దీ, వారి ఆలోచనలను తడుతున్నకొద్దీ, వారి చైతన్యాలను, ఒకే బాటను పెడుతున్న కొద్దీ ప్రతి కాలంలోనూ ప్రతి సమాజమూ, రకరకాల శృంఖలాలను ఆ గళాలకు వేయజూడటమూ సాగుతునే ఉంది."

ఆ నవలకి పై వాక్యాలే హంసగీతాలు. రచయిత ఎటు ఉన్నాడో ఆయన దృక్పథం ఏమిటో దానిని శ్రీనాథ - పోతనల జీవితాల ద్వారా ఎంత బాగా చెప్పవచ్చునో, బలంగా చెప్పిన ఆ రచయిత, దాన్ని అచ్చువేసిన వాహినీ బుక్ ట్రస్ట్ - ఈ కారణంగా తెలుగు సాహిత్యంలో స్థిరమైన స్థానం సంపాదించుకున్నారు.

వివినమూర్తిగారు తెలుగువారు గర్వించదగిన మేధావి. ఇది సమీక్ష కాదు. ప్రశంసాపత్రం కాదు. సాహిత్యపు 'అరోరా బొరియాలిస్' చూపించిన ఓ శాస్త్రజ్ఞుడైన రచయితకి శాస్త్రజ్ఞుడైన ఓ పాఠకుడి సాష్టాంగ దండప్రణామాలు.

***-నవశకం (పార్వతీపురం)***

**12/03** 'రచన'లో నందివాడ భీమారావు గారి 'యెల్తురు పిల్ల - ఎంకి' చదివా. బావుంది. అయితే ఆయన మొదటి వాక్యంలో 'యెల్తురంతా మేసి యేరు నెమరేసింది' అని రాసిన మాట కరెక్ట్‌గా రాయలేదు. "యెన్నెలంతా మేసి యేరు నెమరేసింది" అన్నది కరెక్ట్. చాలా పాత రోజులవి కదా ఎంకి పాటలు - నందివాడ భీమారావుగారు పొరపాటున రాసి వుంటారు యిలా.

'ఎంకి వంటీ పిల్ల లేదోయ్ లేదోయ్' - అనుకొనేంత బాగా రాశారు భీమారావు గారు. ఆయన యిలా చాలా విషయాల గురించి బాగా రాయగలరు. రాయించండి.

మీ యిద్దరికీ శుభాకాంక్షలతో.

***- స్మైల్, రాజమండ్రి.***

**'తె**లుగు వెలుగులు' పుస్తకంపై అక్టోబర్ '03 'రచన' సంచికలో వచ్చిన అవసరాల రామకృష్ణారావుగారి సమీక్షపై డిసెంబరు '03సంచికలో "నా అభిప్రాయం" అనే శీర్షిక క్రింద ప్రచురించిన సిహెచ్.వి. బృందావనరావు గారి విశ్లేషణ చాలా బాగున్నది. కాని ఒక విషయంలో వారితో ఏకీభవించడం కష్టం. సర్వేపల్లి రాధాకృష్ణన్‌గారిని "తెలుగు వెలుగులు" గొడుగు క్రిందకి తీసుకు రాకపోవడమే సరియైనది. సంజీవరెడ్డిగారు, వి.వి.గారు కూడా తరువాత రాష్ట్రపతులైనా వారి శీర్షికకు మించిన వ్యక్తిత్వం కలవారు కారు. సర్వేపల్లివారు ఈ "తెలుగు వెలుగులు" శీర్షికకు అందనంత ఎత్తున ఆనాటికే

## రచన శాశ్వత నిధి

ఈ ప్రణాళికను సూచన ప్రాయంగా ప్రకటించగానే మంచి స్పందనే లభించింది. '**ఇది అనివార్యం - అత్యవసరం**' అన్న భావన రచనాభిమానులు వెలిబుచ్చారు.

దాదాపు అందరూ వెలిబుచ్చిన అభిప్రాయం - 'మీరు అన్న వంద రూపాయలు చాలా తక్కువ మొత్తం. ఎప్పటికి శాశ్వత నిధి లక్ష్యాన్ని సాధించగలరు?' - అని. ఈ ప్రణాళికను ప్రకటించే సమయంలో మా మదిలో మెదిలిన ముఖ్యాంశం ఒకటే - రచనాభిమానులందరూ వారందించే '**సాయం**' ఎంతయినా పత్రికా నిర్వహణలో ఎంత ఎక్కువ మందిని పరోక్ష భాగస్వాములను చేయగలమన్నది! ఆ కారణంగా అందిన సూచనలను, సలహాలను దృష్టిలో ఉంచుకుని స్థూలంగా ఈక్రింది అంశాలను ప్రకటిస్తున్నాం:

- 'శాశ్వత నిధి'కి విరాళం అందించడానికి కనిష్ట పరిమితి రు. 200/- కాగా గరిష్ట పరిమితి అంటూ ఉండదు.
- తమ స్తోమతును, వీలును బట్టి ఎన్ని దఫాలుగానైనా 'శాశ్వత నిధి'కి విరాళం అందజేస్తూ ఉండవచ్చును.
- 'శాశ్వత నిధి'కి విరాళాలు పంపేటప్పుడు ఆ విషయం స్పష్టంగా తెలియజేయాలి.
- 'శాశ్వత నిధి' ప్రణాళిక క్రింద అందిన మొత్తాలను ఫిక్స్‌డ్ డిపాజిట్ క్రింద ఉంచడం జరుగుతుంది. కేవలం దాని మీద వడ్డీ రూపంలో లభించే మొత్తాన్ని మాత్రమే పత్రిక నిర్వహణా లోటును భర్తీచేయడానికి ఉపయోగించడం జరుగుతుంది.
- పత్రికను నెలా నెలా గతి తప్పకుండా ప్రచురించడానికి తగినంత 'శాశ్వత నిధి' ఏర్పడింది అన్న నమ్మకం కలిగాక ఈ ప్రణాళికను రద్దుచేయడం జరుగుతుంది.
- Cheques/DD's are to be drawn in favour of '**RACHANA**' payable at 'HYDERABAD'

'**రచన**' పత్రిక నిర్వహణలో పరోక్ష భాగస్వామ్యం స్వీకరించమని రచనాభిమానులను స్వాగతిస్తున్నాం!

- సంపాదకుడు

వెలిగినవారు.

***-కణుగుల వేంకటరావు, శ్రీకాకుళం***

శ్రీమతి కేతవరపు వెంకట విజయ లక్ష్మిగారి (మీ రచయితలలో ఒకరైన) కోరికను మన్నించి మీరు మా చిరంజీవి కొరకు పంపిన విదేశీ పోస్టల్ స్టాంపులు అందినవి. మీరు చేయవలసిన పనులలో దీనిని కూడా ఒక పనిగా భావించి, గుర్తుంచుకొని, శ్రమపడి (స్టాంపులను ఒకచోటకు చేర్చి) పంపినందుకు మీకు మా హృదయపూర్వక ధన్యవాదాలు. ఆ స్టాంపులను అందుకున్న మా చిరంజీవి ఆనందాన్ని మాటలలో చెప్పలేను. వాటిని ఎంతో గర్వంగా స్నేహితులందరికి చూపించుకొని ఆనందించుచున్నాడు. స్టాంపులను గుర్తుంచుకొని పంపినందుకు మీకు మరోసారి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. 'రచన' మాసపత్రిక క్రమం తప్పకుండా మాకు అందుతున్నది.

***- జానకిరామయ్య, హైదరాబాద్.***

మీ అందరికి నూతన ఆంగ్ల సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు. గత మూడు సంవత్సరములుగా నేను 'రచన' పత్రికను చదువుతున్నాను. మంచి కథలు, కథానికలు మరియు విశ్లేషణలు ప్రచురించుచున్నందులకు చాలా సంతోషము. తెలుగు సాహిత్యము తన సౌందర్యాన్ని, మానాన్ని కాపాడుకుంటూ నేటి నవనాగరిక ప్రపంచములో స్వేచ్ఛగా, హాయిగా విహరించగలుగుతున్నదంటే అది మీ 'రచన' వలనే అని నా అభిప్రాయము. ఇటువంటి పత్రిక, నెలనెలా ప్రతి తెలుగు వాడి (ఆడబడుచులు కూడా సుమండీ!) చేతిలో చేరిన రోజు మీ (మన) అందరి ఆనందానికి అవధులు యుండవని, అటువంటి రోజు రావాలని మనసారా కోరుకుంటున్నాను. దీనికి దోహదము చేసే విధముగా, మన ఆంధ్రదేశములో యున్న ప్రతి ఊరి లైబ్రరీకు వన్ ఇయర్ పాటు 'రచన'ను ఉచితముగా (లేదా 10% కాస్ట్‌తో) పంపితే బాగుంటుంది అని నా ఆలోచన. దీనికి అయ్యే ఖర్చును ప్రవాసాంధ్రులనుంచి, శ్రేయోభిలాషులనుంచి, చందాల రూపములో అడిగితే బాగుండవచ్చు. ఎలా అంటే ప్రతి సంవత్సరము చందా పొడిగించేపుడు ఎక్స్‌ట్రా $ 2.00 పంపితే (ఇంకా ఎక్కువైనా మంచిదే), అలా వచ్చిన సొమ్మును రెండు మూడు సంవత్సరముల తరువాత దీనికి పనికి వస్తాయని నా అభిప్రాయము. ఇంకొకమాట - నేను ప్రపోజ్ చేసినది ఎంత వరకు ఆచరణ యోగ్యమో (పత్రికా పరంగా), నాకు తెలియదు, ఊహించలేను. ఏదో నాకు తోచిన, నా ఈ చిన్న ఆలోచనను మీతో షేర్ చేసుకుంటున్నాను, ఆలోచించండి. నా ఈ ప్రయత్నమంతా ఎందుకంటే తెలిసో, తెలియకో 'రచన'ను చదువలేకపోతున్న మన "ఆంధ్ర" సోదర సోదరీమణులకు, 'రచన' రుచి చూపిద్దాం అని. ఆపై 'గంధర్వులు' ఎటూ యున్నారు, మిగతా పని పూర్తి చేయటానికి.

***- డా. శ్రీనివాస్ జనస్వామి, అమెరికా***

●



# తెలుగు వెలుగు - 76 వ్యాసకర్త
# శ్రీ యం.వి. రామస్వామి స్వీయ పరిచయం

పేరు : మూలవీసాల వేంకట రామస్వామి
తల్లిదండ్రులు : శ్రీమతి పార్వతీదేవి, శ్రీ వేంకట జగన్నాథరావు
పుట్టినరోజు : చిత్రభాను సంవత్సరం విజయదశమి రాత్రి 9.45 ని. NST : రాత్రి 10.45ని. (యుద్ధ సమయంలో మనల్ని పాలించే ఆంగ్ల ప్రభుత్వం రక్షణ అవసరాల దృష్ట్యా - కావాలని 1 గంట ముందుకు జరిపారు - అదే New Standard Time )
పుట్టిన ఊరు : అవిభక్త మద్రాసు రాష్ట్రంలో అవిభక్త విశాఖ జిల్లాలో వున్న బొబ్బిలి - మాతామహుల యింట్లో వరహగిరి వారి వీధిలో -
పితామహులు : వేంకట రామస్వామి, శ్రీమతి జగ్గమ్మగార్లు
మాదామహులు : వరహగిరి సీతారామస్వామి, శ్రీమతి అన్నపూర్ణగార్లు
స్వగ్రామం : మార్లాపల్లి - శృంగవరపు కోట తాలూకా.
పెరిగిన వూరు : బాల్యం నుండీ 21వ సంవత్సరం వరకూ విశాఖనగరంలో
చదువు : B.A. (Mrs. AVN College)
ఉద్యోగం : 19వ ఏటనే బి.ఏ. పాస్ అయి ఆంధ్ర విశ్వ కళావరిషత్ రిజిస్ట్రారు వారి కార్యాలయంలో - 1963 సెప్టెంబరులో భారతీయ స్టేట్ బ్యాంక్‌లో ప్రవేశం. (Income Tax, Customs, Group 3, Group2 ఉద్యోగాలు వచ్చినా మా తండ్రిగారి మాట ప్రకారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చేరడం జరిగింది).
వివాహం : విజయనగరం - గురాచారి వీధిలో - ఆదుర్తి సూర్యనారాయణమూర్తి గారింట్లో ఫిబ్రవరి 5, 1966లో (నా భార్యకు ఆయిన బాబయ్యగారు).
సహధర్మచారిణి : సుహాసిని (హిందీలో ప్రవీణ్, ప్రచారక్ ప్యాసయి ద.హి. ప్ర.సభ స్కూలులో Vice Principal గా చేస్తూ వుండేది.)
మా పిల్లలు : 3 కుమారులు (ఎవరూ బ్యాంక్ ఉద్యోగాన్ని ఇష్టపడలేదు.)
పెద్దవాడు : రవిప్రతాప్ - పెస్టిసైడ్ ఇండస్ట్రీస్‌లో - విజయవాడ



శ్రీ ఎం.వి. రామస్వామి, శ్రీమతి సుహాసిని

రెండవవాడు : శ్రీజగన్నాథ్ - సిమెంట్ ఇండస్ట్రీ - రాజమండ్రి
మూడవవాడు : విజయసారథి - సాఫ్ట్‌వేర్ ఇంజనీర్, Dublin (USA)
కోడళ్ళు : వీరందరూ గృహస్తులే! ఉషారాణి, విష్ణుప్రియ, మాధురి.

మాకు 5గురు మనుమరాండ్రు, 1 మనుమడు. (ఆడపిల్లలు లేని కొరత - కోడళ్ళ వలన, మనుమరాండ్ర వల్ల తీరుతోంది)

పెద్ద మనుమరాలు : హిమ - మా అమ్మ -
రెండవది : కళ్యాణి - మా కూతురు -
మూడవది : సుహాసిని - నా డార్లింగ్ (నా భార్య పేరు కదా)
నాల్గవది : సుమ - నా గర్ల్ ఫ్రెండ్
ఐదవది : చిత్ర - నా లిటిల్ ఫ్రెండ్
(నాల్గవది, అయిదవది అమెరికాలో పుట్టారు)
మనవడు : నా తాత

నాకు నచ్చే విషయాలు: మనుష్యులలో వుండే నిరాడంబరత - నిష్కల్మష హృదయం. మానవ సంబంధాలు యిత్యాదివి.
నాకు నచ్చనివి : కట్నాలు, లంచాలు - అసూయా ద్వేషాలు, పరుష వాక్యాలు - యితరుల మనసుల్ని నొప్పించడం.
నాకు కావాల్సినవి : మంచి పద్య కావ్యాలు - నాటికలు - కవితలు, మంచి పుస్తకాలు (నవలలు - యింగ్లీషు, తెలుగు)
నాకు యిష్టమయిన రచయితలు: శ్రీశ్రీ, కృష్ణశాస్త్రి, దువ్వూరి రామిరెడ్డి, బోయి భీమన్న, Shakespeare, Nevil shute, Ernest Hemmingway, Tho-

mas Hardy.

బాగానచ్చిన పుస్తకాలు: మహాప్రస్థానం, కృష్ణపక్షమి, పానశాల, దీపసభ, Macbeth, A Town like Alice, Oldmand and the sea....

నేను మెచ్చే అందగత్తెలు: యిద్దరు. ఒకరు జన్మనిచ్చిన మా అమ్మ. రెండవది - 'అమ్మా' అని నేను పిల్చుకొనే నా పెద్ద మనుమరాలు హిమ.

అందమైన నా గర్ల్ ఫ్రెండ్స్: నా ధర్మపత్ని సుహాసిని, నాల్గవ మనుమరాలు సుమచందన.

నా మంచి స్నేహితులు: కొడుకులు, కోడళ్ళు.

నా ఆరాధ్య దైవ్యం : శ్రీ హనుమ

నా తోబుట్టువులు : నాకు వొకే వొక అక్క. పేరు జగదాంబ. మా బావగారు శ్రీ ఉణుదుర్తి సుబ్బరామయ్యగారు. (Retd. CTO) శ్రీకాకుళం.

ఉద్యోగవివరాలు : బి.ఏ. పాస్ అయిన వెంటనే, 19వ ఏటనే, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో- 21 సంవత్సరంలో - స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో క్లర్క్‌గా చేరాను. 1972లో ఆఫీసరయి వివిధ ప్రదేశాలలో పనిచేసి 1991లో అసిస్టెంట్ జనరల్ మేనేజర్ అయి 31.3.2001లో స్వచ్ఛంద పదవీ విరమణ తీసుకున్నాను. 39ఏళ్ళ సర్వీసులో సుమారు 18 నుంచి 20 ప్రదేశాలలో పనిచేశాను. ప్రస్తుతం కాకినాడ - అశోక్‌నగర్‌లో వున్న స్వంత యింట్లో - నేనూ, నా భార్య వుంటున్నాం.

## నా రచనకు ప్రేరణ

**చి**న్నప్పటినుండే - మా యింట్లో జరిగే సాహితీ చర్చలు, సమావేశాలు, రచయితలతో పరిచయం మంచి కావ్యాలపై - కవితలపై దృష్టి నిలిపాయి. *'కళా సమితి'*, విశాఖపట్నం పేరిట జరిగే సమావేశాలకు మా నాన్నగారితో వెళ్ళడం - నాలో భావుకతకు, రచయితకు జీవం పోసాయి. నా నాల్గవ యేటనే *'గజేంద్ర మోక్షం'* పూర్తిగా కంఠతా రావడం, ఆ పద్యాలు వరుస క్రమంలో అప్పుడప్పుడు జరిగాయి. అప్పుడూ - యిప్పుడూ యెప్పుడూ - "లోకంబులు లోకేశులు - లోకస్తులు తెగిన తుది నలోకంబగు - పెంజీకటికవ్వల నెవ్వండేకాకృతివెల్గు" అన్న పద్యం నా ప్రార్థన - నా ప్రాణం.

నేను బి.ఏ. ఫైనల్ ఇయర్‌లో వుండగా 1961 ఫిబ్రవరి, మార్చిలలో అనుకుంటా 'తెలుగు వెలుగు' పోటీకి రచనల గురించి ప్రకటన వెలువడింది. నేను యించుమించు అన్ని వ్యాసాలు చదవడం జరిగింది. మహామహుల గురించి అవి క్లుప్తంగా (with economy of words and thoughts) రాయబడ్డ ఆ వ్యాస పరంపర నన్నెంతగానో ఆకట్టుకుంది. అయితే మార్చ్/ఏప్రిల్‌లో ఫైనల్ ఇయర్ ఎగ్జామ్స్ వల్ల పోటీ గురించి ఆలోచించలేదు. సెలవుల్లో మా నాన్నగారివద్ద చింతపల్లి (వయా నర్సీపట్నం)లో వుండగా మరొక ప్రకటన వెలువడింది. మునుపు పోటీకి వచ్చిన వ్యాసాలు తగిన రీతిన, తామాశించిన విధంగా లేవని, పోటీకి తిరిగి రచనలు పంపవల్సిందని.

శ్రీ గురజాడ వారి రచనలన్ని చదివిన నాకు *'కన్యాశుల్కము'* - యిదొక సమాజ రుగ్మత (social erie) అవడం వల్ల - అందులోని పాత్ర *'గిరీశం'* - శ్రీ కందుకూరి వారు నమ్మిన విధవావివాహం - లాంటి కొన్ని సంస్కరణలను ఆచరించాలని తపన పడే పాత్రగా అన్పించాడు. విలక్షణంగా కనిపించాడు. కొంతమంచి, మరికొంత వ్యంగ్యం వున్న యీ గిరీశం నాకు మదిలో మెదిలి - 'తెలుగు వెలుగు'గా భాసించాడు. రెండు రోజులలో నా రచన పూర్తిచేసి పోటీకి పంపడం జరిగింది. తర్వాత దాని గురించి మర్చిపోయాను.

కొన్నాళ్ళకు విశాఖపట్నం బదిలీ అయినపుడు మా నాన్నగారితో విశాఖలో వుండగా - ఉద్యోగ ప్రయత్నాల్లో వుండగా - పోటీలో నెగ్గిన వార్త నాకు వుత్తరం ద్వారా తెల్సింది. పత్రికా రంగంలో ప్రముఖులు నడుపుతున్న ఆంధ్రపత్రిక సంపాదకవర్గం వారికి యీ *'గిరీశం'* 'తెలుగు వెలుగు'గా నచ్చడం - నాకు వచ్చిన బహుమతి కంటే గొప్పదిగా నేను అనుభూతి చెందాను.

అప్పుడు వచ్చిన బహుమతి సొమ్ము - రు. 50/- చెక్ యెలా మార్చుకోవాలో తెలియని పరిస్థితి నాది. మా స్నేహితుడు వాసు (శ్రీ మంధా వెంకట జోగి సోమయాజులు)కు స్టేటు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో ఎకౌంట్ ఉందని - అది తన ఎకౌంట్‌లో వేసి బహుమతి మొత్తం అందజేసాడు. అప్పుడే మొదటిసారిగా భారతీయ స్టేట్ బ్యాంక్ - విశాఖపట్నంలోకి అడుగు పెట్టిన నేను - అటువంటి అతిపెద్ద బ్యాంకింగ్ సంస్థలో వుద్యోగినవుతానని కానీ, మంచి హోదాలో (as Asst. General Manager) రిటైర్ అవుతానని కానీ కలగనలేదు. కారణం - నేను మధ్యతరగతి వాడిని - అందుకే కలలు కూడా మామూలుగానే వుంటాయి కదా!....

ఇన్నేళ్ళ తర్వాత (వొక యేడాది క్రితం) 'తెలుగు వెలుగులు' సంకలనం ప్రచురింపబడ్డదని ఈనాడు ఆదివారం పుస్తకంలో చదివి వెంటనే విశాలాంధ్ర వారి వద్దకు వెళ్ళి కొని తెచ్చుకుని - మహదానందంతో దానిలో ప్రచురింపబడ్డ నా రచన చూసుకున్నాను. అయితే నా పేరు మాత్రం రాలేదని కొంచెం డీలాపడ్డాను.

శ్రీ శాయిగారి ఆధ్వర్యంలో ప్రచురింపబడుతున్న 'రచన' అక్టోబరు, డిశంబరు సంచికలు చూసిన తర్వాత వారితో సంభాషించిన తర్వాత నాకెంతో రిలీఫ్ కలిగింది. డిశంబరు సంచికలో ప్రచురితమయిన 'మీరిప్పుడెక్కడున్నారు' చూసి తొలిసారి ఫోన్‌లో తెలియజేసిన శ్రీ డా. ప్రభాకరరావుగారు (విజయనగరం) వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు. ●

# గణిత విశారద (నవల)

*రచన: అవసరాల రామకృష్ణారావు*
*బొమ్మలు : బాపు; పేజీలు:124,*
*వెల : రూ. 40/- U.S. $ 4*
*ప్రతులకు : వాహినీ బుక్‌ట్రస్ట్, 1-9-286/3,*
*విద్యానగర్, హైదరాబాద్ - 500 004*
*విశాలాంధ్ర, నవోదయ,*
*నవయుగలలో కూడా లభ్యం*





అపూర్వమైన ఒక అనుభవాన్ని వివరించడం అసాధ్యమనిపించినప్పుడు అది అనుభవైకవేద్యం అనడం పరిపాటి. పిల్లల కోసం ప్రత్యేక శ్రద్ధతో కూర్చిన ఈ నవలను చదివి ముగించాక దాని గురించి చెప్పవలసి వస్తే ఎవరికి వారుగా చదివి అనుభవించవలసినదని అనక తప్పదు.

1955లో ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రికలో సీరియల్‌గా అచ్చయి, 1973లో తొలి ముద్రణగా పుస్తక రూపం దాల్చి ఈనాడు (జూలై 2003) సవరించి మరోసారి అచ్చు వేసిన నవల నేటి పిల్లతరానికీ, పిల్లల భవిష్యత్తును గురించి కలలుకనే పెద్దలకూ పరిచయం చేసి తీరవలసిన బాధ్యత ఉంది. దీన్ని పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉపవాచకంగానైనా సిలబస్‌లో చేర్చి చదివిస్తే ఎంతో మేలు జరుగుతుంది. కంప్యూ టర్ ఆటలు, కలర్ టీ.వీ.సీరియల్స్ లో కూరుకు పోయిన బాలబాలికలు కొందరైనా ఈ నవలను ఉత్కంఠతో చదివి, ఇందులోని చిన్నచిన్న చిక్కు ప్రశ్నలు, బుద్ధికి పదునుపెట్టే లెక్కలు విడదియ్యాలనీ, సన్నివేశాలకు కడుపారా నవ్వుకొని ఆనందించాలనీ మనసుపడితే అంతకన్నా కావలసినదేమిటి?

మనకు సహస్రశిరచ్ఛేద చింతామణి, బేతాళ కథలు ఉన్నాయి. వాటి స్ఫూర్తితో ఆ ఛాయలో పిల్లలనూ, మనసున్న పెద్దలనూ కూడగట్టి పడేసి చదివించగల ఇలాంటి నవలా రచనకు ఎంతో అనుభవం కావాలి. చాలా మంది భయపడే గణితశాస్త్రాన్ని ఆటగా, పాటగా చేసి బాల బాలికలకు నేర్పిన అవసరాల రామకృష్ణారావుగారు, పిల్లల మనస్తత్వాన్నీ, వారిలోని కుతూహలాన్నీ, అర్థం చేసుకొని సమగ్ర కథాశిల్పంతో కూర్చిన నవల ఇది.

ఆది నుండి అంతం వరకూ నడిపిన సంఘటనల క్రమం, పాత్రల సంభాషణా చాతుర్యం, కథ ఏ ఏ మలుపు తిరుగుతుందో అన్న ఉత్కంఠ, ఈ నవలను విడవకుండా చదివిస్తాయి. ఇందులోని పాత్రలు దేనికవే మరపురానివిగా పాఠకులను వెంటాడుతాయి. ధీరోదాత్త నాయకుడు విజ్ఞానవర్మ; నాయకి గణితశాస్త్ర విశారద, చిలిపిశ్రీ, వెకిలిశ్రీ, గిలిగింత, చికిలింత వంటి ఉపనాయకీ నాయకులు, ప్రగల్భాల పేరయ్య శర్మ, అతని కోతిమూక శిష్యవర్గం సజీవ చైతన్యమూర్తులే. అంతేకాదు ప్రయోజనరహితంగా సృష్టించబడ్డ పాత్ర లేనే లేదు. ప్రతాపగింగ్, ప్రభాతసింగ్, సుధీరవర్మ, శ్యామలాదేవి, పార్వతి వంటి ఇతర పాత్రలు, సుభాషిణి వంటి చిలుక కూడా కథాగమనానికి అత్యవసరమనిపించేవిగా మనకు కనిపిస్తాయి.




పిల్లలాడుకొనే బొమ్మలు, వాటిలో అవి అనుకొన్న మాటలు నిజమౌతూ కథ సాగి సుఖాంతంగా ముగిసి, రసజ్ఞులకు కళాపూర్ణోదయ ప్రబంధాన్ని గుర్తుకు తెస్తుంది. చదువుకున్నవాడని గర్వమున్న పేరయ్యశాస్త్రి గిలిగింత ముందు తన చమత్కారాన్నీ, తెలివినీ ప్రదర్శించి గణిత విశారద ముందు చిత్తుగా ఓడి - ఆ తర్వాత బ్రతికి బయటపడి తన శిష్యులను వెతుక్కొంటూ వెళ్ళడం, డంబాలు పలకడం లాంటి ఎన్నో సంఘటనలు, సంభాషణలు తలచుకొని పాఠకులు ఆనందిస్తారు.

కేవలం రచయిత తన ఉపన్యాసాలను కురిపించినట్లు కాకుండా, సందర్భోచితంగా, పాత్రోచితంగా అందించే సార్వజనీనమైన విలువలు, జీవిత సత్యాలు పెద్దలకూ శిరోధార్యాలే!

సమాజంలోని మనిషి ఒంటరిగా జీవించలేనట్టే శాస్త్రాలు కూడా అవి ఎంత గొప్పవైనా ఒక దానితో ఇంకొకటి సమన్వయం కానిదే వృద్ధి పొందలేవనడం, ఏ శాస్త్రమైనా, సంఘక్షేమానికీ, సర్వమానవ కళ్యాణానికీ అంకితం కానిదే సార్థకం కావనడం, పాండిత్యానికి వినయం మరింత మెరుగు పెడు తుందని చెప్పడం విజ్ఞాన వర్మ పాత్ర చిత్రణతో అందంగా పాఠకులకు రచయిత తెలిపారు.

పిల్లలకు చదువు చెప్పడం అంటే తలగడలో దూది కుక్కినట్టు కొంత సమాచారాన్ని నింపడం కాదనీ, పిల్లల మనసులను ఆకట్టుకొని ఆటగా, పాటగా వాళ్ళలోని సృజనను ప్రోత్సహించడమని ఈ నవల ద్వారా ఈనాటి బుధ వర్గాన్ని హెచ్చరించారు.

అడుగడుగునా చిన్న చిన్న చిక్కు ప్రశ్నలు, యక్షప్రశ్నలు, ఉండి ఉండి తల పట్టుకొనే ముదురు కొబ్బరి ముక్కల్లాంటి లెక్కలు అడ్డువేస్తూ పాత్రల నోటనే వాటికి సమాధానాలు అందిస్తూ, హాస్యపు జల్లులు కురిపిస్తూ, బాపు బొమ్మలతో అలరిస్తూ ఇటు వంటి నవలనూ చిరస్మరణీయమైన అనుభవాన్నీ అందించిన రచయిత, ప్రచురణ కర్తలు అభినందనీయులే!

- గిడుగు రాజేశ్వరరావు



ఇటీవల పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుంచి  విశిష్ట
పురస్కారం స్వీకరిస్తున్న సుప్రసిద్ధ  చిత్రకారులు శ్రీ బాపు